# ఊసరవెల్లి

హెడ్‌కానిస్టేబుల్ నీలకంఠం మరో లోకంలో విహరిస్తూ, కర్ర తిప్పుకుంటూ పెద్ద బజారుగుండా వస్తున్నాడు. వెనకాలే ఊసూరుమంటూ ఓ ఎర్రటోపీ వస్తోంది. పేరు వీరాసామి. వాతావరణం నిశ్శబ్దం. నరసంచారం సన్నగిలింది. చిన్న చిన్న బడ్డీదుకాణాలు దిగాలుగా రోడ్డు వైపు చూస్తున్నాయి. బిచ్చగాళ్ళుకూడా కనుచూపు మేరలో లేరు.

హఠాత్తుగా నీలకంఠానికి ఓ గావుకేక వినబడింది. "కరుద్దామనుకున్నావేం పాపం! ఏయ్ అబ్బాయ్! దాన్నొదలద్దు వరసన కరుస్తుంది, పట్టుకోండి వదలద్దు"

ఓ కుక్క ఆర్తనాదం వినబడింది.

నీలకంఠం ఆ వేపు చూశాడు.

మూలగావున్న కట్టెలఅడితీలోంచి ఓ కుక్క మూడుకాళ్లమీద కుయ్యోమంటూ బయటపడింది. తరుముకుంటూ ఒక దిట్టమయిన ఆసామీ బయటపడ్డాడు. అంత జోరులోనూ, కుక్క వెనకకాలు పట్టుకోగలిగాడు. అదింకో పెద్దగా మొరిగింది. "వదలద్దు!" అంటూ ఇంకో పొలికేక.

ఊసూరుమంటున్న బడ్డీదుకాణాల్లోంచి ఊడిపడ్డారు - ఎక్కడలేని జనాభా అడితీ చుట్టూ చేరారు.

"ఇదిగో పెద్ద గోలగా వుంది సార్" అన్నాడు వీరాసామి.

నీలకంఠం పలకలేదు. అటువైపు నడిచాడు.

కుక్కని తరిమిన ఆసామీ, రక్తసిక్తమైన తన కుడిచేతివేల్ని పైకెత్తి ధ్వజంలాగ జనానికి చూపుతున్నాడు. "విన్నారుగా! చస్తే వదల్ను" పెద్దగా అరిచేస్తున్నాడు. భవిష్యత్తులో ఏదో విజయం సాధించబోయే దానికి ఇది కేవలం నాంది అన్నట్టు తన వేల్ని ఇంకా పైకెత్తుతున్నాడు.

అతని పేరు గవరయ్య. కంసాలి. నీలకంఠానికీ అతనికీ పూర్వపరిచయం ఉంది.

జనాభా మధ్యలో తన కాళ్ళు తివనకం లేకుండా కుక్క పడివుంది. చిన్న తెల్ల కుక్క వణికిపోతున్నది భయంతో.

"ఏమిటిదంతా" అంటూ, జనాన్ని తోసుకుంటూ ముందుకొచ్చాడు నీలకంఠం.

"మీరంతా ఏంచేస్తున్నా రిక్కడ?"

ఎవరూ మాట్లాడలేదు.

"నీ చేతి కదేమిటోయ్?"

సమాధానం లేదు.

"ఎవరరిచింది?"

దానికీ జవాబులేదు.

గవరయ్య రంగస్థలంలోకి దూకాడు ఆయాసపడుతూ. "నేను మామూలుగానే తలొంచుకుని బుద్ధిగా వస్తున్నానండి - ఇక్కడ బంగారయ్యతో నాకొంచెం వ్యవహారం ఉంది లెండి - వస్తున్నానా - మరంతే - యీ వెధవకుక్క అర్థం పర్థం లేకుండా గబుక్కున నా వేలు పుచ్చుకుంది. అసలే కంసాలిని. చెయ్యిలేనిదే డొక్కాడదు. ఈ కుక్క యజమానులచేత ఎలాగయినా నష్టపరిహారం ఇప్పించాలి తమరు. ఇంకో వారంరోజులదాకా యీ చెయ్యి నాకు పనికిరాదు. అసలీజాతిజంతువుల్నే దేశంలోంచి తరిమెయ్యాలి. ఏమిటో అంతా

## జి. వి. శ్రీనివాసమూర్తి

వింతగా వుంది. ప్రతివాడూ ప్రతీదీ కరవటం మొదలెడితే ఇంకెలా బతకటం? ."

"ఊఁ సరే సరే." కాస్త ఘాటుగా అన్నాడు నీలకంఠం కనుబొమ్మలుముడుస్తూ. "ఇంతకీ ఎవరిదీకుక్క? ఈ సంగతిలా వదిలేస్తే లాభంలేదు...ఎవరిదీ అంటే మాటాడరేమయ్యా ఈకుక్కల యజమానకు గట్టిగా బుద్ధి చెప్పాలి. రూల్సుప్రకారం నడిచేవాడు ఒకడూ లేడు. హుఁ - ఎవడీకుక్కయజమాని...? చవట. బాగా జరిమానా వెయ్యాలి కుక్కల్ని వదిల్ని రోడ్డుమీద వదిలిపెడితే ఏమవుతుందో చెప్పాలి. ఏమిటో సంగతి కనుక్కొంటూ. వీరాసామీ..."

"సార్ _"

"కనుక్కో ఎవర్దో ఈ కుక్క. ఒక రిపోర్టుకూడా రాయి. ముందు దీన్నిక్కడనుంచి లాగి పారేయ్యుము. పిచ్చిదేమో కూడా. ఎవరిదోయ్ ఈ కుక్కంటే చెప్పరేం?" అంటూ గదమాయించాడు చుట్టూవున్న జనాన్ని.

"డి. ఎస్. పి. గారిది" అని జనాభాలోంచి ఒక కంఠం వినబడింది.

"డి. ఎస్. పి గారిదా? హుఁ - వీరాసామీ. ఏమిటయ్యా తెల్లమొహం వేస్తావ్? హుఁ - ఊహూ ఉక్కబోస్తోంది - వాన కురుస్తుందేమో."

గవరయ్యకేసి తిరిగాడు.


"నాకిందాకట్నించి అర్థంకావటంలేదు. అసలు నిన్ను ఎలా కరచింది? నీ వేలు ఎలా పట్టుకున్నదీ?-చిన్న కుక్కపిల్ల! ముద్దొస్తున్నది- నేను నమ్మను, చస్తే నమ్మను. నువ్వే ఏ మేకుతోనో వేలు గీసేసుకునుంటావు - నష్టపరిహారమని పేరు చెప్పి డబ్బు కాజేద్దామని- నేనునమ్మను. నాకు తెలుసు; మీలాంటి వాళ్ల సంగతి తెలుసులేవోయ్-"

వీరాసామి ముందుకొచ్చాడు.

"సార్, అగ్గిపుల్లవేసి దాని ముక్కు అంటించివుంటాడు సార్ తమాషాకి. ఆ దూకుడుంటుందా? కాటేసింది. దానికి మాత్రం తెలీదూ—ఆసలీ గవరయ్య ఎప్పుడూ ఏదో కోతిపని చేస్తూనేవుంటాడు సార్—"

గవరయ్య కోపం వచ్చింది.

"ఏం అల్లరయ్యా—చూసినట్టు మాట్లాడకు. అబద్ధాలాడుతా వెందుకయ్యా—నువు చూశావా నే నంటించడం? ఆయనకి తెలుసు ఎవరబద్ధం ఆడుతున్నారో—పైన

విజయవాడ స్టాకిస్టులు.
ఎక్సెల్ కార్పొరేషన్ మెయిన్ బజారు.
విజయనగరం స్టాకిస్టులు:
మెసర్సు: మహమ్మద్ యాసిక్ బ్రదర్సు
జనరల్ మర్చంట్సు.

# ★ ఊసరవెల్లి ★

శిక్షించుతుందికి తెలుసు—న్యాయం ఉండాలి—మనమంతా ఒకటే — అమాటకొస్తే మా అన్నొకడు పోలీసుల్లో ఉన్నాడు తెలుసా?"

నీలకంఠానికి ఒళ్ళు మండింది. "అధిక ప్రసంగం" అన్నాడు.

ఇంతలో వీరాసామి అనుమానిస్తూ "సార్ ఇది మన డి. ఎస్. పి. గారి కుక్క కొనట్టుంది సార్. ఆయనకీ జాతి కుక్కలే ప్రేమ" అన్నాడు చివరకి ఖచ్చితంగా.

"నీకు బాగా తెలుసా?"

"బాగా తెలుసు సార్."

"అవును. కాదుమరీ — డి. ఎస్. పి. గారి కుక్కలు చాలా ఖరీదైనవి. మేలు జాతివి. దీన్ని చూడు. వెధవది ఊరకుక్క. ఇందాకా సరిగ్గా చూడనేలేదు. ఇటువంటి చెత్తకుక్కని ఎవడు పెంచుతాడు— ఇదే యింకెక్కడయినా రోడ్డంట కనబడితే ఏం జరుగుతుందో తెలుసా. రూలూ గీలూ వదిలేసి దీని అంతు తేలుస్తారు. గవరయ్యా-నీవేం భయపడకు. పాపం పెద్దగాయం అయింది, వాడికి నే బుద్ధి చెబుతానుగా— ఏమిటో అనుకున్నాను."

వీరాసామికి మళ్ళీ కొత్త అనుమానం కలిగింది.

"సార్! నా కనుమానంగా ఉంది సార్. ఇది మన డి. ఎస్. పి. గారిదేనేమో అనిపిస్తోంది సార్ —ఊరికే చూసి చెప్పలేం. ఇటువంటిదాన్ని ఇదివరకు ఆయన దొడ్లో చూశాను సార్."

"అవును. ఇది ఖచ్చితంగా డి. ఎస్. పి గారిదే" అని జనంలోంచి కొందరు ఏకీభవించారు.

"అదే......హుం! వీరాసామీ— ఏమిటో. బాగా గాలికొడుతూంది. చలేస్తూంది. హుం! అదే—దీన్ని డి. ఎస్. పి. గారింటో వొదిలెయ్. నాకు దొరికితే పంపానని చెప్పు. చాలా ఖరీదయిన కుక్కేమో—పాపం. ప్రతివాడూ దాని మూతిమీద అగ్గిపుల్లలు అంటించటమే చెడిపోతుంది. అసలే సుకుమారమైన జంతువు—ఏమిటోయ్ యింకా ఆ చెయ్యి పైకి చూపిస్తావ్-జండాలాగ.కిందికి దించు ఊహూ ఆ వేలు చూపిస్తావేమిటి. అంతా నీ తప్పే మరి—" అంటూ అక్కడనుంచి కదలబోయాడు.

ఇంతలోనే "అదుగో డి. ఎస్. పి. గారి కారుడ్రైవరు. అతన్నడుగుతే సరి" అని ఒకరరిచారు.

నీలకంఠం వెనక్కి తిరిగాడు. డ్రైవరు వస్తున్నాడు తాపీగా బీడీకాలుస్తూ.

"ఏయ్, ఇలా రావయ్యా—చూడు ఈ కుక్క వరిదో చూడు. మీదేనా? అంటే డి. ఎస్. పి. గారిదేనా?"

డ్రైవరు పరిశీలించాడు.

"కాదు."

"నేను చెప్పలేదూ—ఇటువంటి వెధవ కుక్కల్ని ఆయు సెంగుకు పెంచుతారూ! సరే-ఎందుకయ్యా అలా చూస్తూ నిలబడతారు? లాగిపారేయండి వెధవకుక్కని. తుపాకేస్ కొట్టండి," రెచ్చిపోతున్నాడు నీలకంఠం.

డ్రైవరు మళ్ళీ అందుకున్నాడు. "ఇది మాది కాదుగానీ, డి. ఎస్. పి. గారి తమ్ముడిది. ఆయన ఈమధ్యనే ఇక్కడికొచ్చారు. ఈ జాతి కుక్కలంటే ఆయనకి పంచప్రాణాలు..."

"ఏమిటి!.. హు...డి ఎస్. పి. గారి తమ్ముడుగారొచ్చారా? నిజంగా—చెప్పావు కాదేం?" అని మొహం చాటంత చేశాడు నీలకంఠం "నా కింతవరకూ తెలీదు సుమా. అదే. అంతా తమాషా అదే—అదే. అన్నగార్ని చూడాలని అనుకుంటూనే అనుకోకుండా మరి-వచ్చారా. అదే—నా కింతవరకు తెలీనేలేదు సుమా — వచ్చేశాడూ అంతే-ఆఁ— ఈ కుక్క ఆయనదన్నమాట. మొదటినించీ అనుకుంటూనే వున్నాను. చిన్న కుక్కపిల్ల బావుంది! మేలుజాతిది. తీసికెళ్ళు—వాడి వేలు కరిచిందట—కరవమా-హా హా— దామ్మా-దా... ఏం కోపమే-అబ్బ ఏం ముద్దొస్తున్నదయ్యా—"

డ్రైవరు కుక్కని పట్టుకుపోయాడు.

జనం గవరయ్యని చూసి నవ్వారు. "నీ సంగతి తేలుస్తాలే" అన్నట్టు గవరయ్యకేసి ఓ చూపు చూసి ముందుకి నడక సాగించాడు నీలకంఠం. ★

(చెకోవ్ కథ ఆధారంగా)


స్థాపితము: 1920 సం॥రం.

సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.

జాబులు, సలహా ఉచితము.

రెడ్డి & కో, (రిజిష్టర్డు)

గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా (వయా) తుని.

చర్మపు బాధల కన్నిటికి

"సైబాల్"



చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎగ్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చుటంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"




తయారీదార్లు

దిసౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ. 1-0-0

ఆంధ్రగ్రంథమాల,

మదరాసు-1